సుందరీకరణ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్ మల్లిఖార్జున

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : కె.జి.హెచ్.లో జరుగుతున్న సుందరీకరణ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున అన్నారు. శుక్రవారం ఉదయం కె.జి.హెచ్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఓపి గేటు పరిసర ప్రాంతాలను అత్యవసర శస్త్ర చికిత్స విభాగమును, గిరిజన సేవా మరియు గిరిజన కేంద్రాన్ని డ్యూటీలో ఉన్న డాక్టర్ల విశ్రాంతి గదులను, దంతవైద్య విభాగం ను ఔషద నిల్వల స్టోరు రూమ్ తో పాటు రోగులకు అందించే ఓపి విభాగంను సందర్శించారు . ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓపి విభాగం ప్రధాన ద్వారం దగ్గర జరుగుతున్న పార్కు సుందరీకరణ పనులను వేగవంతం చేయా లన్నారు. అదే విధంగా ప్రజా మరుగు దొడ్లను పరిశీలించి పరిశుభ్రమైన వాతా వరణాన్ని కల్పించాలన్నారు. మంచినీటి ప్లాంట్‌ను తనిఖీ చేసి ప్రక్కనే ఉన్న మురుగునీటి కాలవలపై పలకలను ఏర్పాటు చేయాలన్నారు. రోగులతో పాటు వచ్చే సహాయకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేలా విశ్రాంతి గదులను తీర్చి దిద్దాలన్నారు. అత్యవసర శస్త్ర చికిత్స గదులలో అవసరమైన చోట ఎ సి లను ఏర్పాటు చేసి రోగులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. విధులలో ఉన్న డాక్టర్లు అవసరమైన సమయంలో విశ్రాంతి తీసుకొనేందుకు ఆదునీకరించిన డాక్టర్స్ రూమ్‌ను పరిశీలించారు. అనంతరం దంత వైద్య విభాగాన్ని పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. రోగులకు ఉచితంగా పంపిణీ చేసే ఔషద నిల్వ ఉంచే స్టోర్ రూమ్ ను పరిశీలించారు. అదే విధంగా ఓపి రశీదుల విభాగం ను పరిశీలించి రోగులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఆధునీ కరించడంతో పాటు వాహనాల పార్కింగ్, రోడ్డు నూతనంగా వేయాలని అన్నారు. ఓపి వద్ద ఉన్న గోడకు సుందరంగా పెయింటింగ్ వేయించాలని ప్రవేశ ముఖ ద్వారం సుందరంగా తీర్చి దిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.జి.హెచ్ సూప రింటెండెంట్ డా.అశోక్ కుమార్, ఆర్.ఎం .ఓ వాసుదేవరావు, వివిద విభా గాల డాక్టర్లు, ఎ.పి.ఎం.ఐ.డి.సి ఎగ్జి క్యూటివ్ ఇంజనీరు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడు విశాఖకు సీఎం వైఎస్ జగన్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : సీఎం జగన్మోహన్ రెడ్డి నేడు విశాఖపట్నం పర్యటన కు రానున్నారు. శనివారం ఉదయం 9.15 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి 10.30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటారు. అక్కడినుంచి నేరుగా చిన ముషిడివాడలోని శ్రీ శారదా పీఠానికి ఉదయం 11 గంటలకు చేరుకుని వార్షికోత్సవ కార్యక్రమాలలో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి అక్కయ్యపాలెం సాగరమాల కన్వెన్షన్ హాల్‌కు చేరుకుంటారు. అక్కడ అనకాపల్లి ఎంపీ బి. సత్యవతి కుమారుడు డాక్టర్ యశ్వంత్, డాక్టర్ లీలా ప్రవంతి దంప తులను ఆశీర్వదిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటలకు రుషికొండ ఐటీ పార్క్ వద్ద గల విశాఖ ఎంపీ ఎం.వి.వి.సత్యనారాయణ నివాసానికి వెళతారు. ఎంపీ కుమారుడు శరత్ చౌదరి, జ్ఞానిత దంపతులకు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వదిస్తారు. అక్కడి నుంచి మధ్యాహ్నం 1.55 గంటలకు ఐపీఎస్ అధికారి విద్యాసాగర్ నాయుడు, భవ్య దంపతులను వారి నివాసంలో ఆశీర్వదిస్తారు. ఆ తర్వాత అక్కడి నుంచి బయలుదేరి సాయంత్రం 4 గంటలకు తాడేపల్లి నివాసానికి చేరుకుంటారు.

జమున మృతి చలన చిత్ర రంగానికి తీరని లోటు

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ మహానటి జమున మరణం దక్షిణ భారత చలన చిత్ర రంగానికి తీరని లోటు అని గోపాల పట్నం కళా సేవాపీఠం వ్యవస్థాపక అధ్యక్షులు నందవరపు సోములు అన్నారు. దక్షిణ భారత చలనచిత్ర రంగంలో పాతతరం అగ్ర హీరోలు అందరితో నటించిన గొప్ప నటి జమున గారు. ఆమె ఎన్నో అద్వితీయమైన పాత్రలను పోషించి ప్రేక్షకుల అభిమానాన్ని సంపాదించు కున్నారని, తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఎన్టీఆర్, ఏఎన్నార్ కి ఎలాంటి ప్రత్యేక గౌరవం ఉందో అలాగే సావిత్రి, జమునలకు కూడా అంతే ప్రత్యేకమైనగౌరవం కలదన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి విశాఖ జిల్లా నాయకులు బి.చిరంజీవి, అప్పన్న, జి.కాసులరెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని టీడీపీ శ్రేణుల ప్రార్థనలు

విశాలాంధ్ర - యస్.రాయవరం : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయ వంతం కావాలని కోరుతూ టిడిపి శ్రేణులు ప్రార్థనలు చేశారు. శుక్రవారం మండల టిడిపి అధ్యక్షుడు అమలకంటి అబద్ధం ఆధ్వ ర్యంలో మండలంలో చెల్లాపురం గ్రామం మసీదులో, పెద్ద గుమ్మలూరు చర్చిలో, యస్. రాయవరం గ్రామం లో నూకాంబికా అమ్మ వారి ఆలయం వద్ద 101 కొబ్బరి కాయలు కొట్టడం జరిగింది.గోకులపాడు గ్రామంలో అమ్మ వారి ఆలయం వద్ద అన్న సమారాధన, అడ్డురోడ్ ఆంజనేయ స్వామి గుడిలో ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వినోద్ రాజు, టిడిపి సీనియర్ నాయకులు ఎన్. వెంకట రాజు, కందుల వేంకటేశ్వరరావు, రాష్ట్ర తెలుగు యువత గుర్రం రామకృష్ణ మండల టిడిపి ప్రధాన కార్యదర్శి అల్లు నరసింహ మూర్తి, కోన అప్పలరాజు, సోమిరెడ్డి రాజు, ప్రత్తిపాటి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

సమర యాత్ర వాల్ పోస్టర్ విడుదల

విశాలాంధ్ర - విశాఖ : ప్రత్యేక హెూదా, విభజన హామీల సాధనకై హిందూపురం నుండి ఇచ్ఛాపురం వరకు విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమర యాత్ర వాల్ పోస్టర్‌ని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు విశాఖపట్నం జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి. ఫణీంద్ర కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యు.నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కన్వీనర్ ఎం.రాంబాబు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి 2014లో పార్లమెంట్ సాక్షిగా ఏపీకి ప్రత్యేక హెూదా, విభజన హామీలు ఇస్తామని చెప్పి మోసం చేసిందని, అలాగే అప్పుడు ఆంధ్రప్రదేశ్ లో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న వైఎస్సీపీ 25 ఎంపీ స్థానాలు గెలిపిస్తే కేంద్రంలో ఎవరు ఉన్నా మెడలు వంచి ప్రత్యేక హెూదా, విభజన హామీలు సాధిస్తామని చెప్పి, అధికారం లోకి వచ్చిన తర్వాత ఆ ప్రస్తావనే తీసుకురావడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక హెూదా విభజన హామీలు సాధించడంలో పూర్తిగా విఫలమైందని అందుకే విద్యార్థి, యువజన సంఘాలుగా జనవరి 25 నుండి ఫిబ్రవరి 4 వరకు హిందూపురం నుండి ఇచ్ఛాపురం వరకు సమరయాత్ర చేపట్టామని తెలిపారు. విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని, పోలవరం ప్రాజెక్ట్ కి ప్రత్యేక నిధులు కేటాయించాలని, ఫిబ్రవరి 2న ఈ సమరయాత్ర విశాఖకి చేరుకుంటుందని, మధ్యాహ్నం మూడు గంటల సమయంలో భారీ ఎత్తున సభ జరుగుతుందని, జిల్లాలో ఉన్న విద్యార్థులు, యువకులు భారీ సంఖ్యలో పాల్గొని ఈ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు, పిడిఎస్ఓ నాయకులు విశ్వనాథ్, ఏఐవైఎఫ్ నాయకులు మధు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్ : వచ్చే పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు కుందూరు కుమార్ డిమాండ్ చేశారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు బిజెపి నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ తోట నగేష్‌కు వినతిపత్రం అందజేశారు. కుందూరు కుమార్ మాట్లాడుతూ 28ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణకు శాంతియుతంగా ఉద్యమం సాగుతుందని తెలిపారు. జాతి శ్రేయస్సే కాకుండా, సామాజానికి ఉపయోగ పడే పలు సమస్యలపై ఉద్యమాలు చేసినట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ, దివ్యాంగులకు పెన్షన్ పోరాట ఫలితమేనని తెలిపారు. వినతిపత్రాన్ని బిజెపి అగ్ర నాయకులకు అందజేస్తానని తోట నగేష్ తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు తుమ్మలపల్లి కుమార్, గాలింకి ఆనంద్‌కుమార్, తుమ్మలపల్లి సురేష్, గంపల శివ, కదారి శివ తదితరులు పాల్గొన్నారు.

'యువగళం' పాదయాత్ర విజయవంతం కావాలి

ఎమ్మెల్యే వెలగపూడి ఆధ్వర్యంలో పోలమాంబ గుడిలో పూజలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు అధ్వర్యంలో పేదవాల్తేరు కంటి హాస్పిటల్ వద్ద నుండి పొలమంబ ఆలయం వరుకు బిందెలతో పసుపు కావిల్లు పట్టుకొని అమ్మవారికి సమర్పించి 101 కొబ్బరికాయలు కొట్టి పోలమంబ తల్లి ని మొక్కుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభిరామ్, జోన్ 1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్న రెడ్డి, బొట్టా వెంకట రమణ, కాళ్ళ శంకర్, గొలగాని మంగవేని పోలారవు, నోల్లి నూకరత్నం, నెక్కంటి సత్తిబాబు, ఓమ్మి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ కు అభినందనలు తెలిపిన జగదీష్

విశాలాంధ్ర - అనకాపల్లి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను కుప్పంలో శుక్రవారం అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ద నాగ జగదీష్ నుకలుసుకొని పూలమాలవేసి స్వీట్ అందించి యువగళం పాదయాత్ర దిగ్విజయంగా సాగాలని లోకేష్ కు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి తెలుగుదేశం ప్రభుత్వంలో 5.60 లక్షల ఉద్యోగాలు కల్పించమని ఉద్యోగాలు రాని యువతరానికి నిరుద్యోగ భృతిని ఆనాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతినెల చెల్లించారని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత నిరుద్యోగ భృతి రద్దు చేశారని ఉద్యోగాలు కల్పించలేదని ఈ దగా కోరు ప్రభుత్వానికి బుద్ధి చెప్పడానికి యువతసిద్ధంగా ఉన్నారని, లోకేష్ పాదయాత్ర కోసం ఎదురుచూస్తున్నారని నిరుద్యోగ యువతీ యువకులకు లోకేష్ న్యాయం చేస్తారని నాగ జగదీష్ ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది తెలుగుదేశం పార్టీ నాయకులు జంపా మల్లికార్జునరావు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో ప్రతీ ఇంటికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - హుకుంపేట : ఏపి సిఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రతీ ఇంటా సంక్షేమ పథకాల పంతలు పండుతుందని, దీంతో గిరిజనులు ఆనందంగా జీవనం కొనసాగిస్తు న్నారని, గ్రామల్లో సంక్షేమ పథకాలు అందించడమే కాకుండా గ్రామల్లో మౌళిక సదుపాయల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శోభకోట పంచాయితీ సుంద్రుపుట్టు గ్రామంలో ఆయన స్థానిక నాయకులతో పర్యటించారు. ఈ నేపథ్యంలో 87 గడపలకు వెళ్లి వారి సమస్యలపై అడిగి తెలుసుకుంటు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు.. గ్రామంలో పూలమాలలతో ఘనంగా స్వాగతించారు. సీసీరోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని గిరిజనులు విన్నవించగా స్పందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతు గిరిజనుల కష్టాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. గ్రామల్లో అన్ని మౌళిక సదుపాయల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తున్నా రన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూడా రాజుబాబు, అగ్రికల్చర్ ఆఫీసర్ సరోజిని, ఐసిడిఎస్ సిడిపిఓ బాలచంద్రమణి దేవి,అర్ ఐ రంగారావు,పంచాయతీ కార్యదర్శి అనసూయ, సర్పంచులు చిన్నారావు, సాంథ సన్నిబాబు. ఎంపిటీసీలు కొండమ్మ మీనా కోటి, జైరామ్ పాల్గొన్నారు.

లోకేష్ పాద యాత్ర విజయవంతం కావాలని బండారు పూజలు

విశాలాంధ్ర - పరవాడ : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పేరుతో తలపెట్టిన పాదయాత్ర విజయవంతం కావాలని మాజీ మంత్రి బండారు సత్యన్నారాయణ వెంకటేశ్వర స్వామి గుడిలో శుక్రవారం పూజలు చేశారు. పార్టీ నాయకుడు మేడిశెట్టి బాలాజీ నాయుడు ఆధ్వర్యంలో ఈ. భోనంగి పంచాయతీ కొండపైన వెలిసిన స్వామి వారికి 111 కొబ్బరి కాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం బండారు మాట్లాడుతూ సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలని స్వామివారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పైల జగన్నాథ రావు, మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు, కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ అట్ట సన్యాసప్పారావు, ఆలయ కమిటీ చైర్మన్ గొర్లి కనకారావు, మండల నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హెచ్ఐవి వ్యాధిగ్రస్తులు పట్ల వివక్ష చూపరాదు

విశాలాంధ్ర - నక్కపల్లి : ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలు మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్క్ ర్ స్కీమ్ ఆధ్వర్యంలో నక్కపల్లి మండలం నక్కపల్లి లో ఎం.పి.డి.ఓ . ఆఫీస్ లో స్టిగ్మా రిడక్షన్ ఎక్టివిటీ (హెచ్.ఐ. వి వ్యాదు గ్రస్తుల పట్ల వివిక్షిత, చిన్నచూపు ఉండరాదు) లింక్ వర్క్ ర్ స్కీమ్ డిస్టిక్ రిసోర్స్ పర్సన్ ఎస్. గోవిందరావు గారు మాట్లాడుతూ వి.ఎల్.హెచ్. వి సంబంధించిన 2017 ఎక్ట్ గురించి వివరిస్తూ మన గ్రామాలలో ఉన్న హెచ్.ఐ.వి వ్యాదు గ్రస్థులును ఆదరిస్తు వారికి సహాయ సహకారాలు అందించాలని ఈ ప్రతి ఒక్కరూ కూడా హెచ్.ఐ.వి వ్యాధి గ్రస్థుల పట్ల వివిక్షత చూపకుండా వారికి సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వ పథకాల్లో వారికి అవకాశాలు కల్పించాలని తెలియజేయడం జరిగింది. ఎం. వి. డి. ఓ బి. సీత రామరాజు గారు మాట్లాడుతూ గ్రామాలలో లింక్ వర్కర్ స్కీమ్ మంచి కార్యకమలును నిర్వహిస్తున్నారు అని మరియు వాటిని గ్రామస్థులు వినియోగించుకోవాలని తెలియజేసినారు. మరియు ఈ కార్యక్రమం లో 50 మంది వ్యాధి గ్రస్థులకు పౌష్టికాహారం పంపిణీ చేయడం జరిగింది ఎం.పీ.పీ. ఏ. రత్న%శీ% గారు వైస్. ఎం.పీ.పీ. వి. నానాజీ గారు గ్రామ సర్పంచ్ ఎన్. జయ రత్న కుమారి గారు ఐ.సీ.టీ. కౌన్సెలర్ రమణమ్మ గారు రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ గారు లింక్ వర్కర్లు సూపర్వైజర్ డి. రమణ సి. ఎల్. డబ్ల్యూ. పాల్గొన్నారు.

కాఫీ రైతుల సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

విశాలాంధ్ర - అనంతగిరి : కాఫీ రైతుల సంఘం జాతీయ ఉప అధ్యక్షులు జి. చిన్నబాబు వేంగడ పంచాయతీ కేంద్రంలో కాఫీ రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాపిరైతు సంఘం జాతీయ ఉప అధ్యక్షులు జి. చిన్నబాబు. అనంతగిరి గిరిజన సంఘం మండల అధ్యక్షులు శివేరి కొండల రావు మాట్లాతడుతూ 60.కోట్లు బకాయి. పేమెంట్స్ ఇవ్వాలని కాఫీ మిర్యాలు గిట్టుబాటు ధర కల్పించాలని. ప్రతి కాఫీ రైతు కు నిచ్చెనలు. బేబీ పాల్పర్. కాలిపోయిన కాఫీ తోట లకు నష్ట పరిహారం. ఇవ్వాలి. డ్రైన్ గాన్స్ ఇవ్వాలి. కాఫీ మొక్కలు సిల్వర్ మొక్కలు ప్రతి రైతుకు ఇవ్వాలి కాఫీ ప్రోసఖ నిధులు. ఒక ఎకరానికి 50.వేళ్ళు పెంచాలి. ప్రతి విద్యాదిని. స్కాలర్ షిప్ మంజూరు చెయ్యాలి. ప్రతి కాఫీ రైతుకు అర్గినిక్ సర్టిఫికెట్ ఇవ్వాలి. ప్రతి.పంచాయతీ లో కాఫీ నిల్వ ఉంచుకోవడానికి కోల్ తోరేజ్ సెంటర్ ఏర్పాటు చెయ్యాలి. ఈ సమస్యలపై అధికారులు స్పాండిచి పరిస్కారం చేయకుంటే. 11 మండలాలు కాఫీ రైతులతో. ఫిబ్రవరి లో ఐటిడిఏలో ముట్టడిస్తాం ఈ సమావేశంలో కాఫీ రైతులు. డొంబుడోరా మాజీ సర్పంచ్. వైస్ సర్పంచ్. గోవింద్. కేశవ్. మోహన్ గురుమూర్తి. కాఫీ రైతులు. అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంవీపీలో 'విశాలాంధ్ర' మొబైల్ వ్యాన్

అందుబాటులో వేలాది పుస్తకాలు

విశాలాంధ్ర - విశాఖ : విశాలాంధ్ర పుస్తక సంచార వాహనం (మొబైల్ వ్యాన్) ఎంవిపి కాలనీ ఏ ఎస్ రాజా కాలేజ్ గ్రౌండ్ సమీపంలో అందు బాటులో ఉంది. విశాలాంధ్ర బుక్ హౌస్ ఏర్పాటు చేసిన ఈ మొబైల్ వ్యాన్ లో వేలాది రకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఆధ్యా త్మిక, నవలలు, చిన్న పిల్లల పుస్తకాలు, ప్రముఖ ఇంగ్లీషు రచనలు వ్యాన్ లో అందు బాటులో ఉన్నట్టు వ్యాన్ ఇన్చార్జి మూర్తి తెలిపారు. ఎం వి పి ప్రాంతంలో నేటి నుండి మూడు రోజుల పాటు అందుబాటులో ఉంటుందని, సాహిత్యాన్ని పాఠ కులకు చేరవేయాలన్న సంకల్పంతో విశా లాంధ్ర సంస్థ పనిచేస్తోందని అన్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరికీ అవసరమైన పుస్త కాలు లభ్యమ వుతాయని, ఈ అవకాశాన్ని పుస్తక ప్రియులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

లోకేష్ పాదయాత్ర విజయవంతానికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర- కోటవురట్ల : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర సంపూర్ణంగా విజయవంతం కావాలని మండల తెదేపా అధ్యక్షులు జానకి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు లింగాపురం దుర్గమ్మ ఆలయంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేశారు. లోకేష్ కి ఆయురారోగ్యాలు ప్రసాదించాలని, చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ తమ్ముళ్లు దుర్గాదేవిని వేడుకొని కొబ్బరికాయలు కొట్టి హారతులు అందించారు. సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలని స్వామివారిని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కోటవురట్ల ఎంపీటీసీ వీవీ సూర్యరావు, రాజుపేట సర్పంచ్ బొడ్డేటి వెంకటరమణ, మండల తెలుగు యువత అధ్యక్షులు తిరుమలరావు, సీనియర్ నాయకులు సుంకర బాబ్జి, కసిరెడ్డి ఏసు, బత్తుల అప్పారావు, మేకల గోవిందు, తంగేటి శ్రీను, తంగేడు గ్రామానికి చెందిన రమణ, లోవరాజు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలకు రూ.5 లక్షలు చెల్లించాలి

విశాలాంధ్ర - మల్కాపురం : పశ్చిమ నియోజకవర్గం పరిధిలోగల కాకరలోవ, చింతల లోవ, క్రాంతి నగర్, దుర్గా నగర్, త్రినాధపురం మొదలగు ప్రాంతాలలో జగనన్న ఇల్లుకు ఐదు లక్షలు ఇస్తేనే సరైన ఇంటి నిర్మాణం జరుగుతాది ప్రభుత్వం డిమాండ్ చేయడంపై సీపీఐ పార్టీ పోరుబాట చేస్తున్నది సీపీఐ పార్టీ నాయకులు పేర్కొన్నారు సోమవారం ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఫిబ్రవరి అన్ని జిల్లాల్లోనూ లేఅవుట్లను పరిశీలించి 2023 ఫిబ్రవరి ఆరో తారీఖున జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద లబ్ధిదారుల చేత కలెక్టర్ కార్యాలయాల వద్ద పెద్ద ధర్నాలు చేయాలని రాష్ట్ర సమితి పిలుపునిస్తుంది జగనన్న ఇళ్లకు గ్రామీణ ప్రాంతాలలో పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు స్థలం ఇవ్వాలని ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఇచ్చే లక్ష 80000 రూపాయలు సరిపోకపోవడంతో లబ్ధిదారులు అనేకమంది ఇబ్బందులు పడుతూ అప్పులు చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు గుడాల రాంబాబు మరియు సిపిఐ సీనియర్ నాయకులు నూనెల సూరిబాబు గారు మరియు డి గోపాలరావు వై కనకేశ్వరరావు ఈ కామేశ్వరరావు బి వెంకట్ ఆర్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

తాజంగిలో 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర - చింతపల్లి : గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తాజంగి పంచాయతీ కి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లి పల్లి సుభద్ర అన్నారు. మండలంలోని తాజంగి పంచాయతీలో ఆ పంచాయతీ సర్పంచ్ వంతల మహేశ్వరి ఎంపీపీ కోరాబు అనూష దేవిల ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమ ముగింపు కార్యక్రమానికి పాడేరు శాసనసభ్యురాలు భాగ్యలక్ష్మి త కలిసి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం లో జగనన్న నాయకత్వంలో సంక్షేమ రాజ్యం నడుస్తోందని, సంక్షేమ ఫలాలు ప్రతి గడపకు నేరుగా చేరుతున్నాయని అన్నారు. తాజంగి గ్రామ సచివాలయం పరిధిలోని అన్ని గ్రామాలకు సంబంధించి శుక్రవారం 440 గడపలను వారు సందర్శించారు. మూడున్నరేళ్ల కాలంలో వైకాపా ప్రభుత్వం ప్రజలకు అందజేస్తున్న సంక్షేమ ఫలాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జైతి రాజులమ్మ, డిసిసిబి డైరెక్టర్ కిముదు సీతారామరాజు, వైకాపా మండల అధ్యక్షులు మోరి రవి, వైఎస్ ఎంపీపీ గోపీనాయక్ శారద, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షురాలు దురియా పుష్పలత, వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీ లు వార్డ్ సభ్యుడు సదాశివ , అంగద రావు, బాబూరావు, వీరన్నపడాల్, పూర్ణిమ ఏం సి డైరెక్టర్ అప్పన్న, కొక్కిరాపల్లి సర్పంచ్ రామకృష్ణ, జి.మాడుగుల సర్పంచ్ రాంబాబు, ఎంపీడీవో లాలం సీతయ్య, పంచాయతి కార్యదర్శి గోవిందరావు, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ఘనంగా శారదాపీఠాదిపతి వార్షికోత్సవాలు

విశాలాంధ్ర - పెందుర్తి : విశాఖ శారదా పీఠం వార్షికోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. పీఠాధిపతులు స్వరూపా నందేంద్ర స్వామి, స్వాత్మా నందేంద్ర స్వామిల పర్యవేక్షణలో హెూమం జపం తదితర కార్యక్రమాలు భక్తితో సాగుతున్నాయి. రాజశ్యామల అమ్మవారిని దర్శించేందుకు అనేకమంది ప్రముఖులు క్యూ కడుతున్నారు. శనివారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అమ్మవారి అనుగ్రహం కోసం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శిస్తున్నారు. అలాగే పంజాబ్ గవర్నర్ బన్వర్‌లాల్ పురోహిత్, తమిళనాడు గవర్నర్ రవీంద్ర నారాయణ రవి కూడా విచ్చేస్తున్నారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఉదయం 11 గంటలకు పీఠానికి చేరుకుంటారు. తొలుత దేవతామూర్తుల ఆలయాలను సందర్శిస్తారు. రాజశ్యామల అమ్మవారికి చేపట్టే ప్రత్యేక పూజలో పాల్గొంటారు. స్వయంగా కొన్ని పూజలు కూడా నిర్వహిస్తారు. అనంతరం రాజశ్యామల యాగం చేపట్టిన యాగశాలను సందర్శిస్తారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహిస్తున్న శ్రీనివాస చతుర్వేద హవనంలో పాల్గొంటారు. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వామివార్ల ఆశీస్సులు అందుకుని అమ్మవారి ప్రసాదం స్వీకరిస్తారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ అన్నీ తానై ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

నేషనల్ లెవెల్ అధ్యాపక ట్రైనింగ్ ప్రోగ్రాం ఆన్ ఎమర్జింగ్ టెక్నాలజీస్

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : దువ్వాడ విజ్ఞాన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు గీతమ్ డీమ్డ్ టుబి యూనివర్శిటీ సంయుక్తంగా 27-01-2023 నుండి 02-02-202 వరకు స్తుతి సెషన్లో భాగంగా డిఎస్టి సౌజన్యంలో శాస్త్ర-సాంకేతిక తలపై జాతీయ స్థాయి అధ్యాపక శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ గీతం డీమ్డ్ టుబి యూనివర్శిటీ మెకానికల్ విభాగదిపతి ప్రొఫెసర్ డాక్టర్ వి.శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోపన్యాసం చేశారు. కళాశాల రెక్టార్ డా.వి.మధుసూధన్‌రావు మాట్లాడుతూ, వివిధ విభాగలు సంయుక్తంగా పరిశోధనలు జరుపుట ద్వారా చాల గొప్ప ఫలితలకు దారితీస్తాయని, ఉదహరణకు వందేభారత్ ఎక్స్-పెస్ గురించి వివరించారు. ప్రిన్సిపాల్ డా.బి.అరుంధతి ఇన్‌స్టిట్యూట్‌లో (ఈఈఈ, మెకానికల్, ఈసిఈ) అందుబాటులో ఉన్న మొత్తం 3 కోట్ల విలువైన డిఎస్టి నిధుల ప్రాజెక్ట్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.కె.మధుసూధన రావు, సమన్వయకర్త డా.బి.సతీష్ మరియు గీతమ్ కళాశాల స్తుతి పరిశోధకుడు డా.బి.శ్రీనివాస ప్రసాద్, వివిధ కళాశాలల అధ్యాపకులు, విభాగదిపతులు మరియు విజ్ఞాన్ అధ్యాపకులు, వివిధ విభాగదిపతులు డీన్స్ పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి : సర్పంచ్ దాసరి

విశాలాంధ్ర - రావికమతం : కవగుంట అంగన్వాడి కేంద్రానికి మౌలిక సదుపాయాల కల్పనకు అన్ని విధాల కృషి చేస్తానని సర్పంచ్ దాసరి సూర్య కుమార్ వరహాలు అంగన్వాడి కేంద్రాన్ని శుక్రవారం సందర్శించిన సర్పంచ్ కు. అంగన్వాడి టీచర్ గూడెపు వెంకటలక్ష్మి అంగన్వాడీ కేంద్రానికి కరెంటు, ఫ్యాను, కుర్చీలు, లేవని అలాగే ప్రహరీ లోపల చికెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవడానికి తగిన స్థలము ఉన్నందున లోపల మట్టి వేయిస్తే బాగుంటుందని సర్పంచ్ దృష్టికి తీసుకురావడం జరిగింది .దీనికి సానుకూలంగా స్పందించిన సర్పంచ్ , ఫ్యాన్లు, చైర్స్, ప్రహరీ లోపల మట్టి నా సొంత డబ్బులతో మీరు కోరిన పనులన్నీ చేయించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అయితే ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగనవాడి కేంద్రాన్ని మండలంలో అన్ని కేంద్రాల కంటే ఉత్తమ కేంద్రంగా తీర్చిదిద్దాలని, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ,అలాగే ప్రభుత్వం మన కేంద్రానికి అందిస్తున్న పౌష్టిక ఆహారాన్ని సద్వినియోగపరచాలని కోరారు., కేంద్రంలోఎక్కడ తప్పు తడకలకు తావివ్వకుండా చూడాలని సర్పంచ్ తెలియజేశారు. ప్రభుత్వం అనేక రకాలుగా అంగనవాడి కేంద్రాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఇంకను అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పలు సమస్యలను చోడవరం శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ దృష్టికి తీసుకువెళ్లి కేంద్ర అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. దానిని దృష్టిలో పెట్టుకొని పని చేయాలన్నారు. అలా చేసిన తరుణంలో మీ కేంద్రానికి కోరినవన్నీ ఇవ్వడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలియపరిచారు.

శాంతియుత దీక్షను నిలుపుదల చేయడం తగదు

విశాలాంధ్ర - పాడేరు : గిరిజన విద్యార్థుల మరణాలపై జ్యుడీషియల్ విచారణ నిర్వహించి తగిన చర్యలు తీసుకోవాలని, ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ అసిస్టెంట్‌ను నియమించాలని, గిరిజన వ్యతిరేక పీవో గోపాలకృష్ణ ను సరెండర్ చేయాలని, గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల లో ప్రజా సంఘాల ప్రతినిధుల అనుమతి నిరాకరణ సర్కిల్ ర్ ను రద్దు చేయాలని, గిరిజన విద్యార్థుల చర్మ వ్యాధుల నివారణ కు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, డిమాండ్ చేస్తూ గత 40 రోజులుగా పాడేరు ఐ.టి.డి.ఏ వద్ద శాంతి యుతంగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్న గిరిజన ప్రజా సంఘాల వేదిక రిలే నిరాహారదీక్షలు ను జనవరి 29 తేదీ లోపల నిలిపివేయాలని పోలీస్ లు నోటీస్ జారీ చేయడం గిరిజన చరిత్రలో ఏనాడూ లేదని, అన్నారు. గిరిజనుల సమస్యలపై పీవో చర్చించి పరిష్కరించే అధికార్లు లేక పోవడం, గిరిజన వ్యతిరేక అధికార్లు పరిపాలన సాగిస్తున్నారు. లక్షలాది రూపాయల జీతాలు తీసుకుంటూ గిరిజన సమస్యలు పరిష్కారం చేయడానికి నిర్దిష్ట ప్రతిపాదనలతో అధికార్ల రాకుండా కంటీ చూపు చర్యల చర్చల పేరిట కాలయాపన చేయడం అధికారులకు తగదని అన్నారు. ప్రజా సంఘాల వేదిక నాయకులు ఇప్పటికే 4 సార్లు చర్చలకు వెళ్లడం జరిగిందని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ కి కూడ పిర్యాదు చేసిన స్పందించక పోవడం అన్యాయమని తెలిపారు.పైగా శాంతి యుతంగా రిలే నిరాహారదీక్షలు సాగుతుంటే ట్రాఫిక్ ఆంక్షలు అంటూ పోలీస్ వారితో నోటీస్ ఇప్పించడం పాడేరు ఐ.టి.డి.ఏ పీవో కు తగదని పేర్కొన్నారు.పోలిస్ నోటీస్ జారీ చేయడం పై ప్రజా సంఘాల వేదిక నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నారాని తెలిపారు. ప్రభుత్వ నిరంకశత్వానికి గిరిజన హక్కులు, చట్టాలను బలికకుండ ప్రజా సంఘాలు, రాజకీయా పార్టీలు ప్రభుత్వ వైఖరినీ ఖండించాలని పిలుపు నిస్తున్నమని అన్నారు. అదే విధంగా రిలే దీక్షకు మద్దతిస్తూ ఈ కార్యక్రమానికి అనంతగిరి జెడ్పిటిసి డిసరి గంగరాజు మాట్లాడుతూ అధికారులు ప్రభుత్వం ఈ సమస్యను శాంతి యుతంగా పరిష్కరించాలని సమస్యను జఠిలం చేసే స్థాయికి తీసుకురాకూడదని తక్షణమే అధికారులు ప్రభుత్వం స్పందించి న్యాయ బద్ధమైన సమస్యను తక్షణమే పరిష్క రించాలని వారికి ప్రకటనలో తెలిపారు. ఈ కార్య క్రమంలో ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ కూడ రాధాకృష్ణ కో కన్వీనర్ ప్రభుదాస్, నాయకులు చిన్నారావ్, బత్తిరి నరేష్, లతకూమరి, స్వరూప, వి నారాయణ, అరుణ, లతా, కృష్ణ వేణి, పుష్ప, చంద్రకళ, కళావతి, పి.లక్ష్మయ్య, కుమారి, కె.రాము, భవాని తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

పోరాటాలను అవహేళన చేస్తే ఉరుకోం : రాఘవులు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల పై పోరాటాలను అవహేళన చేస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని సిపిఎం పాలిట బ్యూరో సభ్యులు బివి రాఘవులు హెచ్చరించారు. ఉక్కునగరం లో గల సిఐటియు కార్యాలయంలో స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా పాల్గొన్న బివి రాఘవులు మాట్లాడుతూ ప్రభుత్వ వ్యతిరేకత పై పోరాడుతున్న వారిలో మత విద్వేషాలను సృష్టించడం, ఐక్యతను విఘాతం చేసే విధంగా కృషి చేయడం, ఉద్యమాలను బలహీనపరిచే విధంగా కుట్రలు కుతంత్రాలు చేయడం తద్వారా ప్రజాధనాన్ని కార్పొరేట్ శక్తులకు ధారపోయడం కేంద్ర ప్రభుత్వ విధానమని ఆయన వివరించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ ఉద్యమం దేశ పరిశ్రమల రక్షణ ఉద్యమాలకు స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ఈ స్ఫూర్తితో దేశవ్యాప్త ఉద్యమాల ద్వారా కేంద్ర ప్రభుత్వంపై రాజకీయ పోరాటాలతో తగిన బుద్ధి చెబుతామని ఆయన హెచ్చరించారు. అనకాపల్లి జిల్లా సిఐటియు కార్యదర్శి కె.లోకనాథం మాట్లాడుతూ రాష్ట్రంలోనే అనేకమందికి ఉపాధి కల్పిస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్‌పై కేంద్రం అనుసరిస్తున్న విధానాల్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. దీనిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలోని ప్రధాన పార్టీలన్నీ ఐక్యంగా ప్రజా ఉద్యమాలను మరింత బలోపేతంగా చేయవలసిన సమయం ఆసన్నమైందని ఆయన స్పష్టం చేశారు. దీనికి ప్రధాన భూమికగా 30వ తారీకు జరుగుతున్న ప్రజాగర్జనను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జిల్లా జేఏసీ కన్వీనర్ ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ 30వ తారీకు జరిగే ప్రజా గర్జనకు జిల్లా వ్యాప్తంగా అనేక పరిశ్రమలలో అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. దీనిపై ప్రధాన భూమిక పోషించవలసిన ఉక్కు కార్మిక వర్గం మరింత చైతన్యవంతం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా సిఐటియు అధ్యక్షులు కె ఎం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎన్ రామారావు, స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు.రామస్వామి, స్టీల్ సిఐటియు నాయకులు బి అప్పారావు, గంగాధర్, యు వెంకటేశ్వర్లు, టివికె.రాజు, కెవి సత్య నారాయణ, మరిడయ్య, నీలకంతం, ఓ.వి.రావు, బిఎన్.మధు సూదన్, కె సత్యనారాయణ, డిసిహెచ్ వెంకటేశ్వరరావు, రామచంద్ర రావు, సూర్యనారాయణ నమ్మి రమణ, జి శ్రీనివాస రావు, వివి రమణ, తదితరులతో పాటు వివిధ విభాగాల కార్యదర్శులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - పాయకరావుపేట : మండల పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కార్యవర్గం స్థానిక ఐఓపెనర్స్ కంటి ఆసుపత్రిలో జరిగింది. ఫెలోషిప్ గౌరవ అధ్యక్షుడుగా ఎస్.జార్జి, అధ్యక్షులుగా యోషయ్య, కార్యదర్శిగా నతాని యేల్, కోశాధికారిగా వై.కింగ్ సాల్మాన్, ఉపాధ్యక్షుడుగా ఎస్.దానియేలు, జాయింట్ సెక్రటరీగా ఎస్.జాన్ కాల్విన్, జాయింట్ ట్రెజరర్‌గా విల్సన్ బాబు, సభ్యులుగా యేసు దాసు, సీహెచ్ సాల్మాన్, శ్రీనివాసులు ఎన్నికైన వారిలో ఉన్నారు. ఈకార్యక్రమంలో ఎం.దాని యేలు, ఫిన్నీ, జాన్ డేవిడ్, ఎస్.ఓబద్యా, ఎస్.యేసురత్నం తదితరులు పాల్గొన్నారు.

శత శాతం ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలి

డిప్యూటీ డిఈవో ప్రేమ్ కుమార్

విశాలాంధ్ర - వి.మాడుగుల : పది పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిప్యూటీ డిఈవో ప్రేమ్ కుమార్ పేర్కొన్నారు. స్థానిక ఆర్‌సియం పాఠశాలలో మండలంలో గల అన్ని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయ, ఉపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది పది పరీక్షల్లో గతం కంటే ఉత్తీర్ణత శాతం పెంచే విధంగా ప్రత్యేక తరగతులు ఏర్పాటు చెయ్యాలని అన్నారు. అదే విధంగా అన్ని పాఠశాలల్లో విద్యా ర్థులకు పూర్తి స్థాయిలో విద్యనభ్యసించడంతో పాటు, నిర్వహించే పరీక్షల పేపర్ల వేల్యేషన్ సక్రమంగా చెయ్యాలని ఆదేశించారు. అలాగే చెప్పే పాఠ్యాంశాలపై విద్యార్థులు తయారు చేసిన నోట్స్‌లను పూర్తి స్థాయిలో చూడాలని, తప్పొప్పులను సరి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా సర్కారు పాఠశాలల్లో విద్య అందించాలని అన్నారు. అంతకు ముందు కింతలి, ఒమ్మలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి బి.దేముడమ్మ, మాడుగుల జెడ్పి పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్నాథం (బాబీ) తదితరులు పాల్గొన్నారు.

29 మంది ఉపాధ్యాయులకు మెమో

మండలంలో కింతలి, ఒమ్మలి గ్రామాల్లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిప్యూటీ డిఈవో 29 మంది ఉపాధ్యాయులకు మెమో ఇచ్చారని మండల విద్యాశాఖాధికారిణి బి.దేముడమ్మ తెలిపారు.

జిప్సా - సర్వ సభ్య సమావేశం

విశాలాంధ్ర - గాజువాక సిటీ : పాతగాజువాక యశోదా విద్యానికేతన్‌లి లో29 -01-23(ఆదివారం) ఉదయం గం.9.00 లకు గాజువాక పారిశ్రామిక ప్రాంత ప్రైవేట్ పాఠశాలల సంఘం (జిప్సా) సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సంఘ అధ్యక్షుడు పాలవలస.భాస్కర రావు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలు ప్రస్తుతం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై, పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాయ బోయే విద్యార్థులకు అవగాహన సదస్సు మరియు సంఘ పటిష్టతకు చేపట్టబోయే చర్యలు మొదలగు అంశాలపై చర్చించ నున్నట్లు తెలిపారు. ప్రతీ సభ్యుడు ఈ సమావేశానికి హాజరు కావలెనని సంఘ అధ్యక్షుడు పిలుపునిచ్చారు.

పద్మనాభంలో పశు వైద్య శిబిరం ఏర్పాటు

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలోని పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పద్మనాభం గ్రామంలో జంతు పక్షోత్సవాలలో భాగంగా ఉచిత వైద్యసిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 126 గొర్రెలకు మేకలకు పిపిఆర్ పశు వైద్య అధికారి మహేష్ కుమారు వేశారు అనారోగ్యంతో ఉన్న జంతువులకు ప్రత్యేక టీకాలు వేశారు ఈ యొక్క కార్యక్రమంలో వైద్య అధికారులతో పాటు సిబ్బంది కూడా పాల్గొన్నారు

ఘనంగా బొడ్డేడ అప్పలనాయుడు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - మునగపాక : గ్రామ ఉత్సవ కమిటీ చైర్మన్,3వ వార్డు సభ్యుడు బొడ్డేడ అప్పల నాయుడు జన్మదిన వేడుకలు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఘనంగా సత్కరించి, కేక్ కట్ చేయించారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ దిమ్మల అప్పారావు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏటికొప్పాక రాజుకి ఎమ్మెల్సీ మాధవ్ సత్కారం

విశాలాంధ్ర - యలమంచిలి : నూతనంగా పద్మశ్రీ అవార్డుకు ఎంపికైన అనకాపల్లి జిల్లా యలమంచిలి లో గల ఏటికొప్పాక గ్రామానికి చెందిన చింతలపాటి వెంకటపతి రాజుని శు క్ర వారం ఏటికొప్పాక లోని ఆయన స్వగృహములో ఎమ్మెల్సీ పి వి యన్ మాధవ్,స్థానిక వైసీపీ నాయకులు సేనాపతి రాములు కలిసి సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాధవ్ మాట్లాడుతూ, లక్క బొమ్మలకు దేశ విదేశాల్లో ఖ్యాతి రావడానికి సివి రాజు విశేషంగా కృషి చేశారని కొనియాడారు. సి.వి.రాజు చేసిన సేవలు గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం అభినందనీయం అన్నారు. ఈ ఏడాది కేంద్రం ఏడుగురు ఆంధ్రులకు పద్మ అవార్డులు ప్రకటించడం జరిగింది అని గుర్తు చేశారు. అనంతరం స్థానిక వైసీపీ నాయకులు సేనాపతి రాము మాట్లాడుతూ చింతలపాటి వెంకటపతి రాజు హస్త కళారంగంలో 30 సంవత్సరాల పాటుగా విశేష కృషి చేస్తూ పద్మశ్రీ అవార్డును సాధించి జిల్లాకు మంచి పేరు తేవడంతో పాటుగా యలమంచిలి మండలం ఏటికొప్పాక గ్రామానికి, గ్రామంలో గల హస్త కళాకారులందరికి పేరు ప్రఖ్యాతలు తీసుకు వచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, వైసీపీ మండల కన్వీనర్ వి.శ్రీనివాసరావు, వి బంగారు బాబు, పాఠశాలల చైర్మన్లు డి.రమణ, ఎమ్.ప్రసాదు మాజీ చైర్మన్లు సత్యనారాయణ ,గొంతు మూర్తి నాగబాబు అంజూరి నాగేశ్వరావు విసరపు శ్రీను,మెంబర్ రాయి సతీష్, పంచదార బాబ్జి, వైసీపీ నాయకులంతా సివి.రాజుకు అభినందనలు తెలియజేశారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్లను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట : కేంద్ర ప్రభుత్వం ఉజ్వల పథకం ద్వారా అందించే ఉచితి గ్యాస్ కనెక్షన్‌ను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని హైకోర్టు న్యాయవాది వల్లమూరి కృష్ణస్వరూప్ కోరారు. కెఓ మల్లవరం సురేష్ ఇండేన్ డివికె గ్యాస్ డిస్ట్రిబ్యూటర్ మార్తి నాగలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత గ్యాస్ కనెక్షన్ కోసం దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమాన్ని వల్లమూరి కృష్ణస్వరూప్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు గ్యాస్ కనెక్షన్ లేనివారు ధరఖాస్తు చేసుకుంటే గ్యాస్ స్టవ్, సిలిండర్, రెగ్యులేటర్‌తో కలిపి గ్యాస్ కనెక్షన్ ఇస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో డిస్ట్రిబ్యూషన్ కోపార్టనర్ మార్తి సింహాచలం, దువ్వాడ దావీదు, దాసరి అన్నపూర్ణ, బోడపాటి సురేష్, జెక్కల సూరిబాబు, బోడపాటి లక్ష్మి, సాకే రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి పీఎంజే జ్యువెల్స్ వివాహ ఆభరణాల ప్రదర్శన

విశాలాంధ్ర - విశాఖసిటీ : ప్రసిద్ధ ఆభరణాల బ్రాండ్, పీఎంజే జ్యువెల్స్ నగరంలోని నోవాటెల్ వరుణ్ బీచ్ లో గ్రాండ్ వెడ్డింగ్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ ను నిర్వహిస్తున్నట్లు ఆ స్టోర్ మేనేజర్ తెలిపారు. శుక్రవారం సిరిపురం లోని పీఎంజే జ్యువెల్స్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 28, 29 తేదీల్లో రెండు రోజుల పాటు జరిగే ఈ ఎగ్జిబిషన్లో పదివేలకి పైగా మునుపెన్నడూ చూడని హ్యాండ్స్ క్రాఫ్ట్ డిజైనర్ వెడ్డింగ్ ఆభరణాలను వజ్రాలు, బంగారంతో ప్రదర్శించనున్నామన్నారు. ఈ ప్రదర్శన వైజాగ్ లోని ఆభరణాల ఔత్సాహికుల వివేచనను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా రూపొందించిన డిజైన్లను ప్రదర్శిస్తుందన్నారు. ప్రత్యేకమైన పోల్కా సేకరణతో పాటు వజ్రాలు, బంగారం, సాలిటైర్లతో కూడిన అనేక రకాల డిజైన్లతో, ఎగ్జిబిషన్ లో సాంప్రదాయ నుండి ఆధునిక రోజువారీ లైట్ వేర్ క్రియేషన్ల వరకు ప్రత్యేక వివాహ ఆభరణాలు ఉంటాయన్నారు. పెళ్లిళ్ల సీజన్ ప్రారంభమైనందున ఆభరణాల ప్రియులను ప్రత్యేకంగా స్వాగతిస్తున్నామని, వచ్చి ఎగ్జిబిషన్ లో ఎన్నడూ చూడని హస్తకళా క్రియేషన్స్ కొనుగోలు చేసుకోవాలని కోరారు. ఈ రెండు రోజుల ఎగ్జిబిషన్ కి అనేక మంది ప్రముఖులు, ప్రఖ్యాత పీఎంజే జ్యువెల్స్ విశ్వసనీయ వినియోగదారులు హాజరుకానున్నారని చెప్పారు.

ఉజ్వల్ గ్యాస్ సిలిండర్ల పంపిణీ

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం గంభీరం పంచాయతీ లో పేదలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల కార్యక్రమం చేపట్టడం జరిగింది. కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి శ్రీనివాసరావు మాట్లాడుతూ కులం మతం ప్రాంతం పార్టీ చూడని పాలన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారిది అనడానికి ఇదే ఉదాహరణ, ఇదే గంభీరం పంచాయతీ లో టిడిపి అభ్యర్థి గెలిచినా ఈ మూడేళ్లలో 1400 కుటుంబాలకు అభివృద్ధి క్రింద 5 కోట్లు 75 లక్షలు సంక్షేమం క్రింద 12 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని ప్రతీ గడప కు ఏదో ఒక సంక్షేమ పథకం అందివ్వడం జరిగిందని జగన్ మోహన్ రెడ్డి ప్రజలు కోసం ఎక్కువ పని చేసి తక్కువ మాట్లాడుతున్నారని ఈరోజు 830 మంది పేదలకు ఉచిత గ్యాస్ సిలిండర్లను శాసనసభ్యులు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడప లవరాజు, ఇంచార్జ్ ముత్తం మహేష్, మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం, ఎంపీపీ శారద ప్రియాంక, జడ్పిటిసి వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, వైస్ యంపిపి లు, పాండ్రంకి శ్రీను , బోట్టా. ధనలక్ష్మి రామకృష్ణ, సర్పంచ్ వానపల్లి ముత్యాలరావు, బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ ప్రసాదరావు పట్నాయక్, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, సర్పంచులు బి ఆర్ బి నాయుడు, వ్యవసాయ మార్కెటింగ్ డైరెక్టర్ రౌతు. శ్రీను, నాయకులు లబ్ధిదారులు ప్రజలు పాల్గొన్నారు.

గృహ సారధుల పక్రియ వేగవంతం

విశాలాంధ్ర - వి.ఆర్.పురం : అల్లూరి సీతారామ రాజు జిల్లా . రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఆదేశాల ప్రకారం మండల యూత్ అధ్యక్షుడు చిక్కాల బాలు అధ్యక్షత న రేఖపల్లి గ్రామపంచాయతీ లో గృహసారదుల ఎన్నిక ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మిడి వరం గ్రామం లో ఎన్నిక కాబడిన గృహసారదు లతో కన్వీనర్ బొడ్డు సత్యనారాయణ, మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో గెలుపు కొరకు గృహసారదులు కృషి చెయ్యాలని,ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని,గృహ సారదులను పార్టీ లో భాగస్వామ్యం చెయ్యటమే ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి లబ్ది దారుడికి అందేవిధంగా సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎం పి టి సి బంధం విజయలక్ష్మి, చీమల కాంతారావు,మడకం కన్నారవు, మాచర్ల వెంగలరావు,తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణలకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలి

విశాలాంధ్ర - పెందుర్తి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2018లో విశ్వబ్రాహ్మణులకు ఎమ్మెల్సీ ఇస్తానన్న హామీని నిలబెట్టుకోవాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పావులూరి హనుమంతరావు విజ్ఞప్తి చేసారు. వైజాగ్ జర్నలిస్టు ఫోరంలో శుక్రవారం ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో హనుమంతురావు మాట్లాడుతూ 2018 లో పాదయాత్ర చేసిన జగన్మోహన్ 50 వేల మంది విశ్వబ్రాహ్మణుల సమక్షంలో ఎమ్మెల్సీ ఇస్తానని ప్రకటించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రస్తుతం వైసీపీ అధికారంలో ఉందని, ఆనాడు మాట ఇచ్చిన జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నందున విశ్వబ్రాహ్మణులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. పంచ వృత్తులతో ఇబ్బందులు పడుతున్న విశ్వబ్రాహ్మణులను ప్రభుత్వం ఆదుకోవాలని, విశ్వబ్రాహ్మణులకు పనిముట్లను ప్రభుత్వమే నేరుగా సబ్సిడీ రూపంలో అందించాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కనకాచారి విశాఖ జిల్లా అధ్యక్షులు శివకోటి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు గంగాధరం ఆర్గనైజింగ్ సెక్రటరీ పత్తికొండ బాబు పలువురు విశ్వబ్రాహ్మణుల ప్రతినిధులు బిసి సంఘ నాయకులు పాల్గొన్నారు.

'పట్టణ ప్రణాళిక విభాగం స్పందన'కు పలు వినతులు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఎనిమిద జోన్ల లో ఉన్న "పట్టణ ప్రణాళిక విభాగం స్పందన" లో అధికంగా ఫిర్యాదులు వస్తున్న దృష్ట్యా కమిషనర్ పి రాజాబాబు ఆదేశాల మేరకు పట్టణ ప్రణాళిక అధికారి బి.సురేష్ కుమార్ ఫిర్యాదులను జివిఎంసి ప్రధాన కార్యాలయంలో స్వీకరించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక అధికారి మాట్లాడుతూ "పట్టణ ప్రణాళిక విభాగం స్పందన" కార్యక్రమంలో రెండవ జోన్ 3, ఐదువ జోన్ 2, ఆరవ జోన్ -1, మొత్తం 6 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. జివిఎంసి పరిధిలో ఎలాంటి అనాధికార నిర్మాణాలు, నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించినా, భవన నిర్మాణ వ్యర్థాలు వేస్తె ప్రత్యేక టోల్ ఫ్రీ నెంబర్ 81878 97569కు ప్రతిరోజు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ప్రతి శుక్రవారం నిర్వహించే స్పందనలోని ఫిర్యాదులను దిగువ స్థాయి సిబ్బంది నుండి పై అధికారి వరకు వివరణ అడిగి ఫిర్యాదులు పరిష్కారం అయ్యే విధంగా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిటీ ప్లానర్లు సంధ్య రత్నకుమార్, నరేంద్ర నాథ్ రెడ్డి, కె.పద్మజ, ఎసిపిలు, టిపిఓ, టిపిఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

3 లక్షల రివార్డు ఉన్న కీలక మావోయిస్టును పట్టుకున్న ఎన్ఐఏ

విశాలాంధ్ర - సీలేరు : ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల్లోని మల్కన్‌గిరి జిల్లా కటాఫ్ ఏరియాలో రివార్డు ఉన్న కీలక మావోయిస్టును ఒడిశా పోలీసుల సహకారంతో జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బృందం అరెస్టు చేసినట్లు ఎన్ఐఏ వర్గాలు తెలిపాయి. సరిహద్దుల్లో నలుగురు బిఎస్ఎఫ్ జవాన్ల హత్యలో చంటి ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయి. బిఎస్ఎఫ్ సిబ్బందిపై దాడిలో అతని పాత్రకు గతంలో పోలీసులు అరెస్టు చేశారు. అనంతరం 2018లో బెయిల్‌పై విడుదలయ్యారు. అప్పటి నుండి అతను పరారీలో ఉన్నాడు.స్వాభిమాన్ అంచల్, గతంలో కట్ ఆఫ్ ఏరియాగా పిలువబడింది, ఇది ఒకప్పుడు మావోయిస్టుల షెల్టర్జోన్ 2012లో ఒక కమాండెంట్‌తో సహా పోలీసులను హతమార్చిన ఘటనలో పాల్గన్న మావోయిస్టుల జాబితాను పోలీసులు విడుదల చేశారు. ఇందులో ఒక నిందితుగా ఉన్న చంటి బెయిల్‌పై వచ్చి ఎప్పుడూ కోర్టు విచారణకు హాజరుకాకపోవడంతో పాటు, జాడ కూడా తెలియకపోవడంతో ఎన్ఐఏ అతనిపై కేసు నమోదు చేసి గాలింపు ప్రారంభించింది. అతని తలపై 3 లక్షల రివార్డు కూడా ప్రకటించారు. రాష్ట్ర పోలీసుల నుండి వచ్చిన ఇన్‌పుట్‌ల ఆధారంగా ఎన్ఐఏ స్వాభిమాన్ అంచల్ నుండి చంటిని పట్టుకుంది.

వ్యాధుల నివారణకై మరింత దృష్టి సారించాలి

విశాలాంధ్ర - హుకుంపేట : మలేరియా, టీబీ, లెప్రాసీ వంటి వ్యాధులు పై వైద్య సిబ్బంది మరింత సమర్థవంతంగా పని చేయాలని జిల్లా లెప్రాసీ, టీబీ అధికారి డా విశ్వేశ్వరనాయుడు పేర్కొన్నారు. మండలంలో హుకుంపేట, ఉప్ప పీహెచ్ సి ల సందర్శించి రికార్డులు, మందుల నిల్వలు, పసుతి గదులు పరిశీలించి వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో సేవల వివరాలు, గర్భిణీల వివరాలు, మాతాశిశు సంరక్షణ, డెలివరీ ఔట్ కాంఫ్ వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని కోరారు. గ్రామాల్లో వైద్యులు ప్రభలకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉప్ప వైద్యధికారిణి సుమన, ప్రశాంత్, అనుషా, జిల్లా ఆరోగ్య పర్యవేక్షులు శాంతరావు, టీబీ సుపర్వైజర్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

యువగళం..విజయవంతం కావాలని

దేవీపట్నం : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ దేవారం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం లో ప్రధాన అర్చకులు సురేష్ శర్మ చేతులమీదుగా సీనియర్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు తైలం గంగాధర్ రావు ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ముంద్రు మధుసూదన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్ కోసం లోకేష్ ఈ రోజు కుప్పం నుంచి పాదయాత్ర ప్రారంభించి 400 రోజుల పాటు 4 వేల కిలోమీటర్లు నడుస్తారని తెలిపారు. పాదయాత్ర నిర్విరామంగా కొనసాగాలని ఎలాంటి అవాంఛనీయ కార్యక్రమాలు జరగకూడదని కనకదుర్గ అమ్మవారిని వేడుకున్నానన్నారు. తైలం గంగాధర్ రావు మాట్లాడుతూ సైకో పాలన పోవాలి సైకిల్ పాలన రావాలి.అనే నినాదంతో ముందుకు వెళు తున్న యువ నాయకులుకు విజయం సిద్ధించాలని ఆ అమ్మవారిని వేడుకున్నానని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యంద్ర ఆంజనేయులు జొన్నల నాని చిక్కాల బోరయ్య జోగి చిన్నకాసు పంది హనుమంతు కొసు శాంతి కుమారి అడ్డాల వెంకటలక్ష్మి చిక్కాల వీరబాబు జొన్నాడ రాంబాబు బాలకృష్ణ వీరపురాజు విజయ్ కుమార్ వానపల్లి సత్యనారాయణ చవళం రామకృష్ణ ఈరేటి బ్రహ్మాజీరావు కొమరం పెద్దబ్బాయి దొర తుర్రం వెంకన్న దొర అడబాల వీరభద్రరావు కొమరం రామకృష్ణ అన్నిక భద్రం కొమరం తమన్న దొర తుర్రం బాపన్న దొర షేక్ సయ్యద్ అలీ రాచ శ్రీనివాస్ రెడ్డి మహిళలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కొయ్యూరు : తెదేపా జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కోరుతూ కొయ్యూరు మండల తెదేపా నేతలు చింతాలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని చింతాలమ్మ ఘాట్లో వెలసిన చింతాలమ్మ తల్లి ఆలయంలో తెదేపా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సత్యనారాయణ దొరబాబు పార్టీ మహిళా అధ్యక్షురాలు సత్యవతి నేతలు వరలక్ష్మి రామ్మూర్తి వరాహలబాబు టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు సన్యాసిరావు తదితర పలువురు నేతలు అభిమానులు కార్యకర్తలు చింతాలమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వైసిపి అరాచక పాలన నుండి విముక్తి కలిగే విధంగా యువనేత లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఎటువంటి ఆటంకాలు లేకుండా కొనసాగాలని అందుకు చింతాలమ్మ తల్లి ఆంజనేయ స్వామి శిరిడి సాయిబాబా ఆశీస్సులు ఉండాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేసినట్లుగా నేతలు తెలిపారు.

చీడికాడ : తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కుప్పంలో చేస్తున్న యువగళం పాదయాత్రకు ప్రారంభంలోనే అనూహ్యమైన స్పందనవచ్చిందని టిడిపి మాడుగుల నియోజకవర్గ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు ప్రసాదరావు కార్యకర్తలతో కలిసి ఈ పాదయాత్రలో పాల్గొన్నారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ చేస్తున్న పాదయాత్ర ప్రజల ఆకాంక్షలకు మేలుకొలుపు అవుతుందన్నారు. వైకాపా ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలపై లోకేష్ మాటలు తుటాల్లాగా పేలుతున్నయన్నారు 400 రోజులు నలుగువేల కిలోమీటర్ల పాదయాత్ర దిగ్విజయంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

మాకవరపాలెం : తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని మాకవరపాలెం టీడీపీ పార్టీ అధ్యక్షులు ఆర్‌వై.పాత్రుడు ఆధ్వర్యంలో శుక్రవారం రాచపల్లి కామేశ్వరమ్మ గుడిలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్‌వై.పాత్రుడు మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువ గళం పాదయాత్రకు ఎలాంటి విఘ్నాలు ఎదురుకాకుండా సంపూర్ణంగా పాదయాత్ర విజయవంతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శేషుకుమార్, శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామునాయుడు, భీమబోయినపాలెం సర్పంచ్ కిషోర్, మండలం టీడీపీ ఉపాధ్యక్షులు చిరంజీవి, సీనియర్ నాయకులు జోగిపాత్రుడ, సిద్ధాబత్తుల శ్రీను, బుచ్చియినాయుడు, మాజీ వైస్ ఎంపీపీ గోవింద, నర్ల సత్యనారాయణ, జెడ్.గంగవరం సర్పంచ్ రమణ, కోసూరు శ్రీను, టీడీపీ నాయకులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నాతవరం : భావితరాల భవిష్యత్తు కోసం మన పిల్లల భవిష్యత్తు కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం నారా లోకేష్ చేపట్టబోయే యువ గళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాలు మేరకు నాతవరం గ్రామంలో శ్రీవరసిద్ధ వినాయక ఆలయంలో శుక్రవారం పూజలు నిర్వహించారు.అక్కడ నుంచి ర్యాలీగా వెళ్లి కనకదుర్గ అమ్మ వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి టీడీపీ ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, మాజీ తాండవ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లాలం అబ్బారావు, మాజీ ఎంపిపిలు సింగంపల్లి సన్యాసిదేముడు, నేతల విజయ్ కుమార్, మాజీ ఎంపీటీసీ అప్పిరెడ్డి మాణిక్యం, పార్లమెంటు జనరల్ సెక్రటరీ కొంద్రు మరిడియ్య, రైతు ఉపాధ్యక్షులు ఇటంశెట్టి సీతారాం, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు శెట్టి సత్యనారాయణ, మండల టీడీపీ ఉపాధ్యక్షులు జీవిరెడ్డి రాజుబాబు, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలు ఇనపసప్పల సత్యవతి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బంగారు సూరిబాబు, మండల తెలుగు యువత అధ్యక్షులు శెట్టి లోవ, నాతవరం గ్రామ పార్టీ ప్రెసిడెంట్ శెట్టి నానాజీ, వివిధ పంచాయతీల నుంచి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : లోకేష్ బాబు చేపట్టిన యువ గళం పాదయాత్ర కుప్పం నుంచి శ్రీకాకుళం వరకు విజయవంతం కావాలని టిడిపి అరకు పార్లమెంట్ కార్యనిర్వాక కార్యదర్శి చల్లంగి జ్ఞానేశ్వరి అన్నారు. యువ గళం పాదయాత్ర విజయవంతం కావాలని శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ అమ్మవారి నీ ఆ పార్టీ శ్రేణులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రానికి పట్టిన చనిపోవాలంటే లోకేష్ బాబు 400 రోజులు పాదయాత్ర చేపట్టి, రాష్ట్ర భవిష్యత్తు ప్రజలకు వివరించాలని ఆమె కోరారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని అటువంటి పాలనకు చెరమ గీతం పాడాలని రాష్ట్ర ప్రజలకు పిలుపునిచ్చారు. లోకేష్ బాబు యువ గళం పేరిట చేపట్టిన పాదయాత్రతో వైకాపా నాయకులలో భయం నెలకొందని ఆమె మండిపడ్డారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి విషయంలో సుమారు 20 ఏళ్ళు వెనకకి వెళ్ళిపోయిందని, అభివృద్ధి చెందాలంటే సైకో పాలన పోవాలి...సైకిల్ పార్టీ ప్రభుత్వం రావాలి అనే నినాదంతో ప్రజా ఉద్యమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి శెట్టి నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు దేపూరు వెంగళయ్య, పెద్దిరెడ్ల బేతాళుడు, సేవ ఈశ్వరమ్మ, రీమల ఆనంద్, జర్ర కోటేశ్వరరావు, గంగాధర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

యలమంచిలి : టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర విజయ వంతం కావాలని మాజీ పార్లమెంటు సభ్యులు పప్పల చలపతిరావు, నియోజకవర్గ సమన్వయకర్త ప్రగడ నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గల నూకాంబిక అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా శుక్రవారం నాడు యలమంచిలి టీడీపీ కార్యాలయం నుంచి నూకాంబిక అమ్మవారి ఆలయం వరకు ర్యాలీగా వచ్చి 101 కొబ్బరికాయలు కొట్టి నారా లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 30వ తేదీన పట్టణంలో మరలా అన్నా క్యాంటీన్ ని ప్రారంభిస్తున్నామని 5/-లకే పేదవారికి ,వివిధ పనులపై పట్టణానికి వచ్చే వారికి రోజుకు 200మంది వరకు భోజనం పెడతామని ఆయన మీడియాకి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి రాజాన రమేష్, జిల్లా టిడిపి కార్యనిర్వాహ కార్యదర్శి రాజాన సూర్య నాగేశ్వరరావు,పట్టణ టిడిపి అధ్యక్షులు గొర్లె నానాజీ, పట్టణ ప్రధాన కార్యదర్శి ఆడారి వీర వెంకట రమణ బాబు, కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, ఐటీడీపీ ఇన్చార్జి పెయ్యల రామకృష్ణ,తెలుగు యువత అధ్యక్షులు నమ్మి రమణ,క్లస్టర్ 2 ఇంచార్జ్ బోద్దపు శ్రీనివాసరావు, పట్టణ టిడిపి ఉపాధ్యక్షులు గొర్లె బాబురావు,20వ వార్డు టిడిపి ఇంచార్జ్ బోద్దపు నాగేశ్వరరావు,ఏరియా ఇన్చార్జి కరణం రవికుమార్,క్లస్టర్ ఇంఛార్జ్ ఆడారి ఆదిమూర్తి, రూరల్ పార్టీ అధ్యక్షులు కె.విజయబాబు, తెలుగు యువత భీశెట్టి చిన్నారావు, రాంబిల్లి మహిళా టీడీపీ నాయకులు దళ్ళమ్మ దేవి తదితరులు పాల్గొన్నారు.